**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 7 ఏప్రిల్, 2022.

## స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలి

గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, మరమ్మతుల వంటి అత్యవసర పనులతోపాటుగా సిబ్బంది వేతనాల కోసం నిధులు లేక గ్రామ పంచాయితీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. నిధులు విడుదల చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా గ్రామపంచాయితీలు, మండల పరిషత్‌ల నిధులే వాడుకుంటున్నది.

14, 15వ ఆర్థిక సంఘంలో నిధుల క్రింద కేంద్రం ఇచ్చిన రు. 1,245 కోట్లు స్థానిక సంస్థలకు ఇవ్వకపోగా ప్రజల నుండి వసూలు చేసి గ్రామ పంచాయితీల వద్దనున్న సుమారు రు. 1,000 కోట్లు కూడా లాగేసుకోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు పరిపాలన వికేంద్రీకరణ జపం చేస్తూ మరొక వైపు స్థానిక సంస్థల నిధులను వాడుకోవడం 73, 74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి విరుద్ధం.

ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తన ద్వంద్వ వైఖరిని మానుకుని సానుకూలంగా పరిశీలించి స్థానిక సంస్థలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి